www.prajaprerana.co.in
RNI : APTEL/26/A3850
# ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ
సంపుటి : 01 సంచిక : 90 ప్రకాశం శనివారం 29 -08 -2026 ప్రకాశం నుంచి ప్రచురణ పబ్లిసర్ :కుందురు శ్రీనివాసరెడ్డి పేజిలు: 4 వెల : 2/-
olume : 01 Issue : 90 PRAKASAM 29 -08-2026 Publisher : KUNDURU SRINIVASA REDDY Pages :4 Rs : 2/-

## రూ.22,006 కోట్లకు.. రూ.6.5 కోట్లేనా?!..

వేల కోట్ల రుణాలకు భారీ ఉపశమనం.. సామాన్యుడి రుణానికి మాత్రం వడ్డీల భారం!..


కోట్ల అప్పులు ఉన్న పెద్దలకు పరిష్కార మార్గాలు.. కిస్తీ ఆగితే సామాన్యుడి ఇంటికే నోటీసులా?!..

కోటి రూపాయల అప్పుతో ఫ్లాట్ కొన్న మధ్యతరగతి కుటుంబం పరిస్థితి ఏంటి?..

ఉద్యోగం పోతే వాయిదాలు ఎలా కట్టాలి?.. బ్యాంకులు ఎంతకాలం గడువు ఇస్తాయి?..

పెద్దల రుణ పరిష్కారాలపై దేశవ్యాప్తంగా చర్చ.. సామాన్యుడికి ఇదే న్యాయం దక్కుతుందా?..

ఆర్థిక శాఖ మంత్రి సమాధానం చెబుతారా?.. ప్రధానమంత్రి స్పందిస్తారా?..




**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

రూ.22,006.57 కోట్ల మేర క్లెయిమ్‌లు.. పరిష్కారానికి రూ.6.5 కోట్ల చెల్లింపు!..ఈ ఒక్క లెక్క ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వేల కోట్ల రూపాయల మేర క్లెయిమ్‌లు ఉన్న వ్యవహారంలో కేవలం రూ.6.5 కోట్ల చెల్లింపుతో పరిష్కారం సాధ్యమైన విషయం సామాన్య ప్రజల్లో అనేక ప్రశ్నలను రేకెత్తిస్తోంది.చట్టపరమైన దివాలా పరిష్కార ప్రక్రియలో భాగంగా జరిగిన వ్యవహారమే అయినప్పటికీ.. ఇలాంటి పరిష్కారాలు సామాన్య రుణగ్రహీతలకు కూడా అందుబాటులో ఉన్నాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.పెద్ద మొత్తంలో రుణం తీసుకున్నవారికి ఒక విధమైన పరిష్కారం.. చిన్న మొత్తంలో రుణం తీసుకున్న సామాన్యుడికి మరో విధమైన వసూళ్ల పద్ధతి ఎందుకు?.అన్న ప్రశ్న సామాజిక మాధ్యమాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.రూ.22 వేల కోట్ల క్లెయిమ్‌లు.. రూ.6.5 కోట్ల చెల్లింపు!,,రూ.22,006.57 కోట్ల మేర రుణదాతల క్లెయిమ్‌లకు కేవలం రూ.6.5 కోట్ల చెల్లింపుతో పరిష్కరించే ప్రణాళికకు జాతీయ కంపెనీల చట్ట ట్రైబ్యునల్ ఆమోదం తెలిపినట్లు నివేదికలు వెల్లడించాయి.సంఖ్యలను సాధారణంగా చూస్తేనే ఈ వ్యత్యాసం ఎంత భారీగా ఉందో అర్థమవుతుంది.ఒక వైపు రూ.22 వేల కోట్లకు పైగా క్లెయిమ్‌లు..మరో వైపు రూ.6.5 కోట్ల చెల్లింపు!.అందుకే ఈ వ్యవహారం చుట్టూ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అయితే ఇది ప్రభుత్వం నేరుగా రూ.22 వేల కోట్ల బ్యాంకు రుణాన్ని మాఫీ చేసిన వ్యవహారంగా భావించకూడదని, వ్యక్తిగత హామీకి సంబంధించిన దివాలా పరిష్కార ప్రక్రియలో భాగమని కూడా ఆర్థిక రంగానికి సంబంధించిన నివేదికలు పేర్కొంటున్నాయి.అయినప్పటికీ.. రుణ పరిష్కార విధానంలో ఇంత భారీ వ్యత్యాసం ఎలా సాధ్యమవుతోంది? అన్న ప్రశ్న మాత్రం ప్రజల ముందుంది.సామాన్యుడి పరిస్థితి ఏంటి?!,,ఇక్కడే అసలు చర్చ మొదలవుతోంది.ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి బ్యాంకులో రూ.కోటి రుణం తీసుకున్నాడనుకుందాం.ఆ రుణంతో ఒక ఫ్లాట్ కొనుగోలు చేశాడు.లేదా చిన్న ఇల్లు కట్టుకున్నాడు.లేదా చిన్న వ్యాపారం ప్రారంభించాడు.నెలకు వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషిస్తూ..పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, వైద్య ఖర్చులు చూసుకుంటూ.. మిగిలిన మొత్తంతో బ్యాంకు వాయిదాలు చెల్లిస్తున్నాడు.అన్నీ సజావుగానే సాగుతున్నాయి.ఒక్కసారిగా ఉద్యోగం పోయింది.ఆదాయం ఆగిపోయింది.వాయిదా కట్టలేకపోయాడు.ఒక నెల..రెండు నెలలు..మూడు నెలలు..బకాయి పెరుగుతుంది.వడ్డీ పెరుగుతుంది.అదనపు చార్జీలు చేరుతాయి.బ్యాంకు నుంచి ఫోన్లు మొదలవుతాయి.నోటీసులు వస్తాయి.చివరకు ఆస్తి వేలం పరిస్థితి కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది.అప్పుడు ఆ సామాన్యుడికి ఎవరు అండగా నిలుస్తారు?..మాకూ ఇలాంటి సెటిల్‌మెంట్ ఉంటుందా?,,ఇదే ఇప్పుడు సామాన్యుడి ప్రశ్న.రూ.22,006 కోట్లకు రూ.6.5 కోట్ల పరిష్కారం సాధ్యమైనప్పుడు..రూ.కోటి రుణం తీసుకున్న సామాన్యుడికి కూడా ఆర్థిక ఇబ్బందులను బట్టి రుణభారం తగ్గించే మార్గం ఉంటుందా?.ఉద్యోగం కోల్పోయిన వ్యక్తికి వాయిదాల నుంచి కొంతకాలం ఉపశమనం ఉంటుందా?.ఆదాయం లేని సమయంలో వడ్డీ భారాన్ని తగ్గించే అవకాశం ఉంటుందా?.రుణాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉంటుందా?.లేక చివరకు అతను తన ఆస్తిని కోల్పోయే పరిస్థితినే ఎదుర్కోవాలా..అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.పెద్దలకు పరిష్కారం.. సామాన్యుడికి ఒత్తిడేనా?!.ఇదే ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్న అంశం.పెద్ద మొత్తంలో రుణాలు ఉన్నప్పుడు న్యాయపరమైన పరిష్కారాలు, రుణ పునర్వ్యవస్థీకరణ, చర్చలు, దివాలా ప్రక్రియలు వంటి మార్గాలు అందుబాటులో ఉంటాయి.అయితే చిన్న రుణగ్రహీత విషయంలో పరిస్థితి ఎలా ఉంటుంది?..వాయిదా ఆలస్యం అయితే ఫోన్..మళ్లీ ఆలస్యం అయితే నోటీసు..ఇంకా ఆలస్యం అయితే చట్టపరమైన చర్యలు..చివరకు ఆస్తిపై చర్యలు!..ఇదేనా సామాన్యుడి పరిస్థితి,,,అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బ్యాంకు రుణం తీసుకోవడం నేరమా?!,సామాన్యుడు బ్యాంకు నుంచి రుణం తీసుకోవడం తప్పు కాదు.ఇల్లు కట్టుకోవడానికి రుణం తీసుకుంటాడు.పిల్లల చదువులకు రుణం తీసుకుంటాడు.వ్యాపారం పెట్టుకోవడానికి రుణం తీసుకుంటాడు.వ్యవసాయానికి రుణం తీసుకుంటాడు.అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తిగత రుణం తీసుకుంటాడు.తనకు వచ్చే ఆదాయాన్ని బట్టి వాయిదాలు చెల్లిస్తూ ఉంటాడు.కానీ అనుకోని ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడు అతనికి రక్షణ ఎక్కడ?.ఉద్యోగం పోవచ్చు.వ్యాపారం నష్టపోవచ్చు.ఆదాయం తగ్గవచ్చు.ఆర్థిక పరిస్థితులు ఒక్కసారిగా మారవచ్చు.అలాంటి సమయంలో రుణగ్రహీతకు కొంత ఊరట ఇచ్చే వ్యవస్థ మరింత బలంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.పెద్ద రుణగ్రహీతకు చట్టం ఉన్నట్టే.. చిన్నవాడికీ అదే చట్టం ఉండాలి!..రుణం తీసుకున్న వ్యక్తి పెద్దవాడా.. చిన్నవాడా అన్నది కాకుండా.. రుణ పరిష్కార విధానం అందరికీ సమానంగా ఉండాలన్నదే ప్రజల ఆకాంక్ష.పెద్ద మొత్తంలో రుణాలు ఉన్న వ్యక్తి ఆర్థికంగా ఇబ్బందుల్లో పడితే చట్టం తనకు ఇచ్చే అవకాశాలను వినియోగించుకోవచ్చు.అదే అవకాశం చిన్న రుణగ్రహీతకు కూడా అందాలి.అతని పరిస్థితిని పరిశీలించాలి.ఆదాయం ఎంత?. కుటుంబ పరిస్థితి ఏంటి?.రుణం ఎందుకు తీసుకున్నాడు?.ఎందుకు చెల్లించలేకపో తున్నాడు?.మళ్లీ చెల్లించే సామర్థ్యం ఎంత?.అన్న అంశాలను పరిశీలించి న్యాయమైన పరిష్కారం చూపించాలి. సామాన్యుడిని భయపెట్టి రుణం వసూలు చేయడం కంటే.. అతను తిరిగి నిలబడేలా చేయడం ముఖ్యం కాదా?.రూ.22 వేల కోట్ల ప్రశ్న.. సామాన్యుడి కన్నీళ్ల వరకు!..ఇది కేవలం రూ.22,006 కోట్ల వ్యవహారానికి సంబంధించిన ప్రశ్నగా చూడకూడదని ప్రజలు అంటున్నారు.ఇది దేశంలోని మొత్తం రుణ పరిష్కార విధానంపై చర్చకు దారితీసే అంశంగా మారింది.పెద్ద రుణం తీసుకున్న వాడికి పరిష్కారం ఉంటే.. చిన్న రుణం తీసుకున్నవాడికి ఎందుకు ఉండకూడదు?..వేల కోట్ల రుణం ఉన్నవాడికి చర్చలు ఉంటే.

## మీ ప్రేమాభిమానాలే నా బలం..

రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కచెల్లెమ్మలకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు..

సోదరుడిగా చూపుతున్న ఆప్యాయతకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వెల్లడి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

తాడేపల్లి,, రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తనపై అక్కచెల్లెమ్మలు చూపిస్తున్న ప్రేమాభిమానాలే తనకు బలమని, కొండంత ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ప్రేమానుబంధాలు, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.ఈ మేరకు శుక్రవారం సామాజిక మాధ్యమం ద్వారా వైఎస్ జగన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెమ్మలతో తనకున్న అనుబంధాన్ని, వారి ఆప్యాయత తనకు అందించే ధైర్యాన్ని తన సందేశంలో ప్రస్తావించారు.మీ ప్రేమాభిమానాలే నా బలం,,తనపై అక్కచెల్లెమ్మలు చూపుతున్న ప్రేమాభిమానాలే తనకు బలమని వైఎస్ జగన్ పేర్కొన్నారు. సోదరుడిగా తనపై చూపుతున్న ఆప్యాయతకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.“మీ ప్రేమాభిమానాలే నా బలం, నాకు కొండంత ధైర్యం. మీ సోదరుడిగా నాపై మీరు చూపుతున్న ఆప్యాయతకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను” అని తన సందేశంలో పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కచెల్లెమ్మలందరి జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని, కుటుంబాల్లో ప్రేమానుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరి యాలి,,అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని వైఎస్ జగన్ కోరుకున్నారు. అక్కచెల్లెమ్మలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని తన అక్కచెల్లెమ్మలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి ప్రేమాభిమానాలు, ఆప్యాయతలు ఎల్లప్పుడూ తనకు కొండంత ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.అక్కచెల్లెమ్మలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ రాఖీ పౌర్ణమి పర్వదినాన వైఎస్ జగన్ చేసిన సందేశం ప్రాధాన్యం సంతరించుకుంది.


## నూతన వధూవరులకు కేపీ కొండారెడ్డి ఆశీస్సులు..






వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మార్కాపురం మాజీ ఎమ్మెల్యే.

**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**



మార్కాపురం పట్టణంలో శుక్రవారం నిర్వహించిన వివాహ వేడుకల్లో సీనియర్ రాజకీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి పాల్గొన్నారు.పట్టణంలోని శుభం కల్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.సింగారెడ్డి లక్ష్మిరెడ్డి కుమారుడు వెంకటనారాయణరెడ్డి, బండి చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె భానుశ్రీ వివాహ వేడుకలో కేపీ కొండారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.అనంతరం వివాహ వేడుకకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కేపీ కొండారెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు కేపీ కొండారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. నూతన వధూవరుల కుటుంబ సభ్యులు కేపీ కొండారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
శనివారం 29- 08-26

# వివాహ వేడుకల్లో అన్నా రాంబాబు..





**ప్రకాశం జిల్లా బ్యూరో /లుంజల శేఖర్ , ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు శుక్రవారం పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మార్కాపురం పట్టణంలోని శుభం కల్యాణ మండపంలో శింగారెడ్డి లక్ష్మీరెడ్డి, నారాయణమ్మ దంపతుల కుమారుడు వెంకటనారాయణరెడ్డి, బండి చంద్రశేఖర్‌రెడ్డి, అరుణ దంపతుల కుమార్తె భానుశ్రీ వివాహ వేడుకకు అన్నా రాంబాబు హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పొదిలి మండలం వేలూరు పూనివారిపాలెం గ్రామంలో వెలుతుర్ల చిన కోటయ్య, పుల్లమ్మ దంపతుల కుమారుడు రామిరెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఆయన భవిష్యత్ జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ రెండు వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, నాయకులు పాల్గొన్నారు. అన్నా రాంబాబు నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు.

# వివాహ వేడుకల్లో అన్నా కృష్ణచైతన్య..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య శుక్రవారం గిద్దలూరు నియోజకవర్గంలో జరిగిన రెండు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో దివంగత గొంగటి నాగేశ్వరరెడ్డి, సావిత్రి దంపతుల కుమారుడు అశోక్‌కుమార్‌రెడ్డి వివాహ వేడుకకు అన్నా కృష్ణచైతన్య హాజరయ్యారు. నూతన వధువు గీతాలక్ష్మితో కలిసి ఉన్న నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కోమరోలు మండలం బొడ్డువానిపల్లిలోని వేలంగణిమాత చర్చిలో నిర్వహించిన ఇసుకల కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఇసుకల జయరాజ్, పౌలినమ్మ దంపతుల కుమారుడు దీపక్ వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధువు లహరి సూర్యతో కలిసి ఉన్న దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రెండు కుటుంబాల సభ్యులు, బంధువులు, సన్నిహితులతో అన్నా కృష్ణచైతన్య ఆప్యాయంగా మాట్లాడారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బంధువులు, స్నేహితులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘అన్నా’ వారింట రాఖీ సందడి..

## సోదరుడు అన్నా రాంబాబుకు రాఖీ కట్టిన సుశీల, సరోజ..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నివాసంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఆప్యాయంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. అన్నా రాంబాబు సోదరీమణులు సుశీల, సరోజ ఆయనకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా సుశీల, సరోజలు అన్నా రాంబాబుకు రక్షాబంధన్ కట్టి, మిఠాయి తినిపించారు.సోదరీమణులపై తనకున్న ప్రేమను చాటుతూ అన్నా రాంబాబు వారికి కానుకలు అందజేశారు.జీవితంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.అనంతరం సోదరీసోదరులు పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో అన్నా రాంబాబు నివాసంలో సందడి నెలకొంది.సోదరుడి క్షేమాన్ని కోరుతూ సోదరీమణులు రాఖీ కట్టడం, వారికి అన్నా రాంబాబు కానుకలు అందించి అండగా ఉంటానని భరోసా ఇవ్వడంతో కుటుంబంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది.



రక్షాబంధన్ పండుగ సోదరీసోదరుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధాన్ని మరింతగా చాటిచెప్పింది.

# వెలుగొండ ప్రారంభోత్సవం పేరుతో రాజకీయ ప్రచారం దుర్మార్గం..

నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేపట్టాలి..

ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఎప్పుడు అందిస్తారో చెప్పాలి..

వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుముల కోటిరెడ్డి..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి , ఆగష్టు 27, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రచారం చేసుకోవడం దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుముల కోటిరెడ్డి విమర్శించారు. ఈ నెల 31న వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కోసం ఎవరు పోరాడారు, ఎవరి హయాంలో పనులు ముందుకు సాగాయి, ఎవరు నిర్లక్ష్యం చేశారనే విషయాలను ప్రజలు మర్చిపోలేదన్నారు.వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో పనులను పూర్తి చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని కోటిరెడ్డి ఆరోపించారు. 2014 నుంచి 2019 వరకు ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ప్రారంభిస్తామని పలుమార్లు హామీలు ఇచ్చినా, అందుకు అనుగుణంగా నిధులు




కేటాయించి పనులు పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపలేదన్నారు.జగన్ హయాంలో పనులకు వేగం అన్నా ఉడుముల,, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కోటిరెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు, సొరంగాల పనులను ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసే దిశగా కీలకమైన పురోగతి సాధించారని చెప్పారు.వెలుగొండ ప్రాజెక్టు కేవలం ఒక నిర్మాణం కాదని, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంత ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు కోసం ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని చెప్పారు.

# బంగారం కొంటున్నారా..?
# అయితే ఈ జాగ్రత్తలు తప్పక పాటించండి!..

హాల్‌మార్క్ ఉందని గుడ్డిగా నమ్మొద్దు.. హెచ్‌యూఐడీని పరిశీలించండి..

22 క్యారెట్లంటే 916 స్వచ్ఛత.. 18 క్యారెట్లకు 750.. 14 క్యారెట్లకు 585..

బిల్లు లేకుండా బంగారం కొనుగోలు చేయొద్దు.. ప్రతి ఛార్జీని ముందుగానే తెలుసుకోండి..

బంగారం స్వచ్ఛతపై అనుమానం ఉంటే పరీక్ష చేయించుకునే అవకాశం..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

బంగారం.. భారతీయుల జీవితాల్లో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఆభరణంగా ధరించడమే కాకుండా కష్టకాలంలో ఆదుకునే ఆస్తిగా కూడా చాలామంది బంగారాన్ని భావిస్తారు. పిల్లల భవిష్యత్తు కోసం, వివాహాల కోసం, అత్యవసర అవసరాల కోసం పొదుపు చేసిన డబ్బుతో బంగారం కొనుగోలు చేస్తుంటారు. అయితే బంగారం కొనుగోలు చేసే సమయంలో కేవలం దాని మెరుపును చూసి నిర్ణయం తీసుకుంటే నష్టపోయే అవకాశం ఉంటుంది.బంగారం ఎంత స్వచ్ఛమైనది? హాల్‌మార్క్ ఉందా? హెచ్‌యూఐడీ ఏమిటి? బిల్లులో బంగారం బరువు ఎంతగా చూపించారు? తయారీ రుసుము ఎంత? ఇతర రుసుములు ఏమైనా ఉన్నాయా? వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలి.22 క్యారెట్లు అంటే ఏమిటి?,,సాధారణంగా 22 క్యారెట్ల బంగారానికి 916 స్వచ్ఛత ఉంటుంది. అంటే వెయ్యి భాగాల్లో సుమారు 916 భాగాలు బంగారం ఉంటాయి. మిగిలిన భాగాల్లో ఇతర లోహాలను కలుపుతారు.అదేవిధంగా 18 క్యారెట్ల బంగారానికి 750 స్వచ్ఛత, 14 క్యారెట్ల బంగారానికి 585 స్వచ్ఛత సూచిస్తారు.అందువల్ల దుకాణదారుడు మాటల్లో 22 క్యారెట్ల బంగారం అని చెప్పడాన్ని మాత్రమే ఆధారంగా చేసుకోకుండా.. ఆభరణంపై ఉన్న స్వచ్ఛత గుర్తును పరిశీలించడం చాలా ముఖ్యం.హాల్‌మార్క్ అంటే ఏంటి?,,బంగారం స్వచ్ఛతకు సంబంధించి వినియోగదారుడికి ధృవీకరణ కల్పించే వ్యవస్థే హాల్‌మార్క్. ఆభరణంపై ఉండే హాల్‌మార్క్ గుర్తులను జాగ్రత్తగా పరిశీలించాలి.హాల్‌మార్క్ ఉన్న ఆభరణంపై భారతీయ ప్రమాణాల సంస్థ గుర్తు, బంగారం స్వచ్ఛత లేదా ఫైనెస్ వివరాలు, ఆరు అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉండేలా విధానం అమల్లో ఉంది.హెచ్‌యూఐడీని తప్పక పరిశీలించండి,,హాల్‌మార్క్ ఆభరణాల్లో ఉండే ఆరు అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను హెచ్‌యూఐడీగా పిలుస్తారు. ప్రతి హాల్‌మార్క్ ఆభరణానికి ప్రత్యేక గుర్తింపుగా ఇది ఉపయోగపడుతుంది.బంగారం కొనుగోలు చేసే ముందు ఆభరణంపై ఉన్న హెచ్‌యూఐడీని పరిశీలించడం వినియోగదారుడికి ఎంతో ఉపయోగకరం.భారతీయ ప్రమాణాల సంస్థకు చెందిన సేవ ద్వారా హెచ్‌యూఐడీ వివరాలను ధృవీకరించుకునే అవకాశం ఉంది. అందువల్ల “హాల్‌మార్క్ ఉంది కదా.. ఇక ఏం అవసరం లేదు” అని నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కూడా పరిశీలించాలి.బిల్లు లేకుండా బంగారం కొనొద్దు,,బంగారం కొనుగోలు చేసిన తర్వాత అత్యంత ముఖ్యమైన ఆధారం బిల్లు. కొందరు బంగారం ధర తక్కువగా వస్తుందని భావించి బిల్లు తీసుకోకుండా కొనుగోలు చేస్తుంటారు. ఇది భవిష్యత్తులో ఇబ్బందులకు కారణమయ్యే అవకాశం ఉంది.ఆభరణం కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా పూర్తి వివరాలతో కూడిన బిల్లు తీసుకోవాలి.బిల్లులో ఆభరణం వివరాలు, బంగారం నికర బరువు, స్వచ్ఛత, క్యారెట్ల వివరాలు, తయారీ రుసుము, ఇతర రుసుములు, పన్నులు వంటి అంశాలను పరిశీలించాలి.ఏదైనా వివాదం ఏర్పడినా, ఫిర్యాదు చేయాల్సి వచ్చినా బిల్లు కీలక ఆధారంగా ఉపయోగపడుతుంది.బంగారం ధర ఒక్కటే కాదు.. చివరి బిల్లు చూడాలి,,బంగారం కొనుగోలు చేసేటప్పుడు చాలామంది దృష్టి కేవలం గ్రాము బంగారం ధరపైనే ఉంటుంది. కానీ చివరికి చెల్లించాల్సిన మొత్తం మాత్రం దాని కంటే ఎక్కువగా ఉంటుంది.తయారీ రుసుము, వృథా పేరుతో వసూలు చేసే రుసుము, ఇతర రుసుములు, పన్నులు కలిపి తుది ధర పెరిగే అవకాశం ఉంటుంది.అందువల్ల బంగారం కొనుగోలు చేసే ముందు,బంగారం ధర ఎంత?,నికర బంగారం బరువు ఎంత?,తయారీ రుసుము ఎంత,ఇతర రుసుములు ఏమైనా ఉన్నాయా?,పన్ను ఎంత?,మొత్తం ఎంత చెల్లించాలి?,అన్న విషయాలను ముందుగానే స్పష్టంగా తెలుసుకోవాలి.“వృథా” పేరుతో ఎంత వసూలు చేస్తున్నారు?,ఆభరణాల తయారీలో వృథా పేరుతో రుసుము వసూలు చేసే సందర్భాలు ఉంటాయి. అయితే వినియోగదారుడు దాని వివరాలను స్పష్టంగా తెలుసుకోవాలి.బంగారం ధర చెప్పేటప్పుడు ఒక మొత్తాన్ని చెప్పి.. చివర్లో ఇతర రుసుములు కలిపి భారీ మొత్తాన్ని బిల్లులో చూపిస్తే ప్రశ్నించాలి.ఇది ఏ రుసుము? ఎందుకు వసూలు చేస్తున్నారు?,అని అడిగి తెలుసుకోవడం వినియోగదారుడి హక్కు.హాల్‌మార్క్ ఉన్నా పరీక్ష చేయించుకోవచ్చా?,బంగారం స్వచ్ఛతపై అనుమానం ఉంటే గుర్తింపు పొందిన పరీక్షా, హాల్‌మార్క్ కేంద్రంలో ఆభరణాన్ని పరీక్షించించుకునే అవకాశం ఉంది.పరీక్ష అనంతరం బంగారం స్వచ్ఛతకు సంబంధించిన వివరాలతో నివేదికను పొందవచ్చు.హాల్‌మార్క్ చేసిన ఆభరణంలో పేర్కొన్న స్వచ్ఛత కంటే తక్కువ స్వచ్ఛత ఉన్నట్లు పరీక్షలో తేలితే.. వర్తించే నిబంధనల ప్రకారం వినియోగదారుడికి పరిహారం పొందే అవకాశం కూడా ఉంటుంది.అందువల్ల “హాల్‌మార్క్ ఉంది.. పరీక్ష అవసరం లేదు” అని భావించాల్సిన అవసరం లేదు.పాత బంగారం అమ్మేటప్పుడు కూడా జాగ్రత్త,ఇంట్లో చాలాకాలంగా ఉన్న పాత బంగారాన్ని విక్రయించేటప్పుడు కూడా జాగ్రత్త అవసరం.పాత ఆభరణం బరువు ఎంత?,అందులో అసలు బంగారం ఎంత?,దాని స్వచ్ఛత ఎంత?,అన్న విషయాలను ముందుగా తెలుసుకోవడం మంచిది.అవసరమైతే గుర్తింపు పొందిన కేంద్రంలో పరీక్ష చేయించుకుని.. బరువు, స్వచ్ఛత వివరాలు తెలుసుకున్న తర్వాతే విక్రయంపై నిర్ణయం తీసుకోవాలి.బంగారం కొనుగోలుదారులకు ఏడు ముఖ్య సూచనలు.ఆభరణంపై భారతీయ ప్రమాణాల సంస్థ హాల్‌మార్క్ గుర్తు ఉందో లేదో పరిశీలించాలి.ఆభరణంపై ఉన్న ఆరు అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ధృవీకరించుకోవాలి.916, 750, 585 వంటి స్వచ్ఛత వివరాలను పరిశీలించాలి.ఆభరణం మొత్తం బరువు, అందులో బంగారం నికర బరువు ఎంత అనేది తెలుసుకోవాలి.తయారీ రుసుము, వృథా రుసుము, ఇతర రుసుములను ముందుగానే అడిగి తెలుసుకోవాలి.పూర్తి వివరాలతో కూడిన బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి.బంగారం స్వచ్ఛతపై అనుమానం ఉంటే గుర్తింపు పొందిన పరీక్షా, హాల్‌మార్క్ కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలి.మెరుపు చూసి మురిసిపోవద్దు.. వివరాలు చూసి కొనండి!,బంగారం మెరుస్తోందని అది పూర్తిగా స్వచ్ఛమైన బంగారం అని భావించకూడదు.22 క్యారెట్లు అని చెప్పారంటే చాలు కాదు.. 916 గుర్తు చూడాలి.హాల్‌మార్క్ ఉందంటే చాలు కాదు.. ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పరిశీలించాలి.బంగారం ధర చెప్పారంటే చాలు కాదు.. తయారీ రుసుము, ఇతర రుసుములు తెలుసుకోవాలి.ఆభరణం చేతికి వచ్చిందంటే చాలు కాదు.. పూర్తి బిల్లు తీసుకోవాలి.కష్టపడి సంపాదించిన డబ్బుతో బంగారం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు అప్రమత్తంగా ఉంటేనే మోసాలకు, అనవసరమైన ఆర్థిక నష్టాలకు దూరంగా ఉండగలడు.బంగారం కొనండి.. కానీ కళ్లు మూసుకుని కాదు!,,హాల్‌మార్క్ చూడండి..ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ధృవీకరించండి.. బరువు పరిశీలించండి.

# మంత్రిని నిలదీసిన నిర్వాసితులు..

వెలిగొండ ప్రారంభోత్సవం నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత..

పునరావాసం, పరిహారం అందలేదంటూ సుంకేసుల ముంపు బాధితుల నిరసన..

తమకు న్యాయం చేయాలని మంత్రిని నిలదీసిన నిర్వాసితులు..




**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం కలెక్టరేట్ వద్ద శుక్రవారం కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మార్కాపురం వచ్చిన సందర్భంగా సుంకేసుల ముంపు నిర్వాసితులు నిరసనకు దిగారు. తమకు ఇప్పటివరకు పునరావాసం, పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మంత్రిని నిలదీశారు. పరిహారం కోసం ఆందోళన,,వెలిగొండ ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురైన సుంకేసుల గ్రామానికి చెందిన పలువురు నిర్వాసితులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ప్రాజెక్టు పనులు పూర్తయి ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నప్పటికీ, తమకు మాత్రం పునరావాస ప్యాకేజీ, పరిహారం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నప్పటికీ పరిష్కారం లభించడం లేదని నిర్వాసితులు వాపోయారు. తమ ఇళ్లు, భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని నిలదీసిన నిర్వాసితులు,మంత్రి నిమ్మల రామానాయుడు కలెక్టరేట్ వద్దకు వచ్చిన సమయంలో నిర్వాసితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. “మా పరిహారం ఎందుకు ఇవ్వలేదు? పునరావాసం ఎప్పుడు కల్పిస్తారు?” అంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుగుతున్న సమయంలో తమ సమస్యలను పట్టించుకోకుండా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని నిర్వా సితులు ప్రశ్నించారు. ముందుగా తమకు న్యాయం చేసి, ఆ తర్వాతే ప్రాజెక్టు ప్రయోజనాల గురించి మాట్లాడాలని కోరారు. ఆత్మహత్యాయత్నంతో కలకలం,,నిరసన సందర్భంగా ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది. అప్రమత్తమైన సిబ్బంది అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. దీంతో కలెక్టరేట్ పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రాజెక్టు ప్రారంభానికి ముందే పరిహారం ఇవ్వాలని డిమాండ్,,వెలిగొండ ప్రాజెక్టు వల్ల తమ గ్రామాలు, భూములు, ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితులకు ముందుగా న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. పునరావాసం, పరిహారం పూర్తిస్థాయిలో అందించిన తర్వాతే తమను తరలించాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతున్నా తమ జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తమ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, అర్హులైన ప్రతి నిర్వాసతుడికి న్యాయం చేయాలని కోరారు. మార్కాపురం కలెక్టరేట్ వద్ద చోటుచేసుకున్న ఈ ఘటనతో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాసితుల సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# గురిజేపల్లిలో విద్యార్థుల ధర్నా..

వారం రోజులుగా బస్సులు ఆపడం లేదంటూ ఆందోళన..

జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

యర్రగొండపాలెం,, విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులు ఆపడం లేదంటూ విద్యార్థులు, స్థానికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేపట్టడంతో వాహనాల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. గురిజేపల్లి, పరిసర గ్రామాల నుంచి ప్రతిరోజూ పలువురు విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారు. అయితే వారం రోజులుగా విద్యార్థుల కోసం బస్సులు నిలపకుండా వెళ్లిపోతున్నారని వారు ఆరోపించారు. దీంతో విద్యార్థులు సమయానికి విద్యాసంస్థలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సులు ఆపాలని డిమాండ్,,విద్యార్థులు, స్థానికులు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు స్పందించాలని కోరారు. గురిజేపల్లి వద్ద తప్పనిసరిగా బస్సులు నిలిపి, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు సకాలంలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా సమస్యను ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో అదనపు ఖర్చుతో పాటు భద్రతపైనా ఆందోళన నెలకొంటోందన్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం,విద్యార్థులు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గురిజేపల్లి వద్ద విద్యార్థుల కోసం బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ‘అన్నా’ వారింట రాఖీ సందడి..







సోదరుడు కృష్ణచైతన్యకు రాఖీ కట్టిన సౌజన్య.. ఆప్యాయంగా వేడుక..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు నివాసంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు సందడిగా జరిగాయి. అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు సౌజన్య, కృష్ణచైతన్య సోదరీసోదరుల మధ్య రాఖీ వేడుక ఆప్యాయంగా జరిగింది. ఈ సందర్భంగా సౌజన్య తన సోదరుడు కృష్ణచైతన్యకు రాఖీ కట్టి, మిఠాయి తినిపించారు. సోదరుడు కృష్ణచైతన్య తన సోదరికి కానుకలు అందజేసి, జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఇరువురూ పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదరీసోదరుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుక కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది.

# వాసవి దేవస్థాన నిర్మాణానికి శంకుస్థాపన..






కనిగిరిలో వేడుకగా నిర్వహణ.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అన్నా రాంబాబు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

కనిగిరి పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, వాసవి కల్యాణ సదన్ నూతన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. నూతన దేవస్థాన నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలని, భక్తులకు మరింత సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేశ్‌తో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. శంకుస్థాపన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. నూతన దేవస్థానం, వాసవి కల్యాణ సదన్ నిర్మాణం పూర్తయితే భక్తులకు, ఆర్యవైశ్య కుటుంబాలకు వివిధ కార్యక్రమాల నిర్వహణకు మరింత సౌకర్యం కలగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబును నిర్వాహకులు, సంఘం ప్రతినిధులు ఆప్యాయంగా కలిశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేపీ కొండారెడ్డి..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,పొదిలి మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన పులగోర్ల నరసింహులు కుమారుడి వివాహ వేడుకకు సీనియర్ రాజకీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కేపీ కొండారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేదిక వద్ద నూతన వధూవరులను కలిసి అభినందించారు. నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హెచ్‌ఐవీపై అవగాహన.. యువతకే కీలక బాధ్యత..

విద్యార్థి దశ నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం..

బాధితుల పట్ల వివక్ష చూపొద్దు.. సురక్షితమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి..

ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి.. గర్భిణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**





ఒంగోలు,, యువత హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, వ్యాప్తిని అరికట్టేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాలను విద్యార్థి దశ నుంచే తెలుసు కోవాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ ఎం. మంజుల సూచిం చారు. యువ త ఆరోగ్యంగా ఉంటేనే కుటుం బం, సమాజం అభివృద్ధి చెందు తుందని పేర్కొ న్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకర మైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆమె తొలుత రిమ్స్ ఆసుపత్రిలోని ఎఆర్‌టీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వైద్యులు, సిబ్బందితో మాట్లాడి హెచ్‌ఐవీ బాధితులకు అందుతున్న వైద్య సేవలు, పరీక్షలు, చికిత్స, సలహా సేవలపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించేలా సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు.

www.prajaprerana.co.in RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ



# వైసీపీలో సంస్థాగత బలహీనత!..

70 నియోజకవర్గాల్లో సరైన ఇన్‌చార్జీలు లేరు..

రాష్ట్రవ్యాప్తంగా సరైన అభ్యర్థులు 60 మందే.. ఆర మస్తాన్ సంచలన వ్యాఖ్యలు..

కార్యకర్తలను పట్టించుకోవడం లేదు.. క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలి..

జగన్ పార్లమెంట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలి..

ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ఏకం చేయడంలో వైసీపీ విఫలం..

వైసీపీకి అనుకూలంగా వచ్చిన సర్వే ఫేక్.. సంచలన ఆరోపణ..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత పరిస్థితిపై ఆ పార్టీకి చెందిన ఆర మస్తాన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలన చర్చకు దారితీశాయి. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనపడుతోందని, అనేక నియోజకవర్గాల్లో పార్టీని ముందుండి నడిపించే బలమైన నాయకత్వం కొరవడిం దని ఆయన వ్యాఖ్యానించారు.సుమారు 70 నియోజకవర్గాల్లో సరైన ఇన్‌చార్జీలు లేరని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి సరైన అభ్యర్థులు సుమారు 60 మంది మాత్రమే ఉన్నారని ఆర మస్తాన్ పేర్కొనడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.70 నియోజకవర్గాల్లో నాయకత్వ లోటు,,పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలంటే ముందుగా నియోజకవర్గాల వారీగా నాయకత్వాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆర మస్తాన్ అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం సుమారు 70 నియోజకవర్గాల్లో సరైన ఇన్‌చార్జీలు లేకపోవడం వల్ల పార్టీ కార్యకలాపాలపై ప్రభావం పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో పార్టీని సమన్వయం చేసే నాయకత్వం బలంగా లేకపోతే.. కార్యకర్తలను ఏకం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడం, స్థానికంగా పార్టీ ఉనికిని బలోపేతం చేయడం కష్టమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.సరైన అభ్యర్థులు 60 మందేనా?,రాష్ట్రవ్యాప్తంగా వచ్చే ఎన్నికలను ఎదుర్కొనే స్థాయిలో సరైన అభ్యర్థులు సుమారు 60 మంది మాత్రమే ఉన్నారని ఆర మస్తాన్ చేసిన వ్యాఖ్యలు వైసీపీలో చర్చకు కారణమయ్యాయి.మిగిలిన నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిని మెరుగుపర్చేందుకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.అభ్యర్థుల ఎంపిక విషయంలో కేవలం రాజకీయ పలుకుబడి కాకుండా.. ప్రజల్లో ఉన్న ఆదరణ, క్షేత్రస్థాయి బలం, కార్యకర్తలతో సంబంధాలు, నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.అమరావతిపై వైసీపీ వైఖరి ఏంటి?,అమరావతి అంశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికీ ప్రజలకు పూర్తిగా స్పష్టంగా లేదని ఆర మస్తాన్ విమర్శించారు.ఒక రాజకీయ పార్టీగా కీలక అంశాలపై స్పష్టమైన విధానం ప్రకటించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అమరావతి విషయంలో పార్టీ వైఖరిపై ప్రజల్లో సందిగ్ధత ఉంటే.. అది రాజకీయంగా పార్టీకి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.ప్రజల్లో భయం ఉంది,వైసీపీపై సాధారణ ప్రజల్లో ఒక రకమైన భయం కొనసాగుతోందని ఆర మస్తాన్ పేర్కొన్నారు.ఎన్నికల్లో కార్యకర్తల బలం ఎంత ముఖ్యమో.. సాధారణ ప్రజల ఓట్లు కూడా అంతే కీలకమని ఆయన వ్యాఖ్యానించారు.కేవలం పార్టీ శ్రేణులను నమ్ముకుని ఎన్నికల్లో విజయం సాధించలేమని, ప్రజల్లో విశ్వాసాన్ని తిరిగి పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆరోపణ,,పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులను నాయకత్వం పట్టించుకోవడం లేదని ఆర మస్తాన్ ఆరోపించారు.ఎన్నికల సమయంలో మాత్రమే కార్యకర్తలను గుర్తు చేసుకోవడం కాకుండా.. సాధారణ రోజుల్లోనూ వారితో పార్టీ నాయకత్వం నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని, వారి అభిప్రాయాలను స్వయంగా వినాలని ఆయన కోరారు.కార్యకర్తే పార్టీకి పునాది.. ఆ పునాదిని బలోపేతం చేయకుండా పార్టీని బలోపేతం చేయడం సాధ్యం కాదన్నది ఆర మస్తాన్ వ్యాఖ్యల సారాంశంగా కనిపిస్తోంది.జగన్ పార్లమెంట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్లమెంట్ స్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని ఆర మస్తాన్ సూచించారు.ప్రతి ప్రాంతంలో పార్టీ పరిస్థితి ఒకేలా ఉండదని, స్థానికంగా ఉన్న సమస్యలు, నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పార్టీ అధినేత స్వయంగా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడితే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని సూచించారు.ప్రభుత్వ వ్యతిరేక శక్తులను కలుపుకోవడంలో విఫలమా?,ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వివిధ వర్గాలు, రాజకీయ శక్తులను వైసీపీ తనవైపు తిప్పుకోవడంలో విఫలమవుతోందని ఆర మస్తాన్ విమర్శించారు.ప్రభుత్వ వ్యతిరేకత ఒక్కటే ఎన్నికల విజయానికి సరిపోదని, ఆ వ్యతిరేకతను రాజకీయంగా సమీకరించే వ్యూహం కూడా అవసరమని ఆయన వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది.ప్రజల్లో అసంతృప్తి ఉన్న ప్రాంతాలను గుర్తించడం, ఆయా వర్గాలతో మాట్లాడటం, వారి సమస్యలపై పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీకి మద్దతు పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.వైసీపీకి అనుకూలంగా వచ్చిన సర్వేపై సంచలన వ్యాఖ్యలు,ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చినట్లు ప్రచారం జరిగిన ఒక సర్వేపై కూడా ఆర మస్తాన్ తీవ్రంగా స్పందించారు.ఆ సర్వేను"ఫేక్"గా అభివర్ణించిన ఆయన.. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు.సర్వేలు, అంచనాల కంటే క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ముఖ్యమని ఆయన అభిప్రాయ పడ్డారు.పునర్నిర్మాణం అవసరం,,ఆర మస్తాన్ వ్యాఖ్యలను పరిశీలిస్తే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందన్న అంశం ప్రధానంగా కనిపిస్తోంది. నియోజకవర్గాల వారీగా బలమైన ఇన్‌చార్జీల నియామకం, సమర్థులైన అభ్యర్థుల ఎంపిక, కార్యకర్తలతో నిరంతర సమన్వయం, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడం, ప్రభుత్వ వ్యతిరేక వర్గాలను ఏకం చేయడం వంటి అంశాలపై పార్టీ దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు చేపడుతుందా?,ఎన్నికలకు సమయం ఉన్నప్పుడే పార్టీ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవాలని ఆర మస్తాన్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.70 నియోజకవర్గాల్లో నాయకత్వ లోటు ఉందని.. సరైన అభ్యర్థులు సుమారు 60 మందే ఉన్నారని.. కార్యకర్తలను పట్టించుకోవడం లేదని.. ప్రజల్లో విశ్వాసం పెంచుకోవాల్సి ఉందని.. ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ఏకం చేయడంలో విఫలమవుతున్నామని.. పార్టీకి అనుకూలంగా వచ్చిన సర్వే కూడా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదని ఆయన చేసిన వరుస వ్యాఖ్యలు వైసీపీ అంతర్గత పరిస్థితిపై రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేపాయి.ఇక ఆర మస్తాన్ చేసిన ఈ వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎలా స్పందిస్తుంది? పార్టీ సంస్థాగత బలహీనతలపై దిద్దుబాటు చర్యలు చేపడుతుందా? నియోజకవర్గాల వారీగా నాయకత్వాన్ని పటిష్టం చేస్తుందా? కార్యకర్తలతో అధినాయకత్వం నేరుగా సమావేశాలు నిర్వహిస్తుందా? అన్నది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.ఎన్నికల సమరం దగ్గరపడే కొద్దీ.. క్షేత్రస్థాయిలో పార్టీ బలం, నాయకత్వ సామర్థ్యం, కార్యకర్తల ఐక్యత, ప్రజల్లో విశ్వాసం.

# కరువు కోరల్లో రాయలసీమ.. ప్రభుత్వ మొద్దునిద్ర..

తెలంగాణ నీటి వినియోగంపై నోరు మెదపని కూటమి ప్రభుత్వం..

రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం.. వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం..

శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని డిమాండ్..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

అనంతపురం,, రాయలసీమలో కరువు పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకె శైలజానాథ్ విమర్శించారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాయలసీమలో ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతిన్నదని, భూగర్భ జలాలు కూడా గణనీయంగా పడిపోయాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం తక్షణమే సాగునీరు, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం,,రాయలసీమలో వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతిన్నదని వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు. తమ సమాచారం ప్రకారం సాగు విస్తీర్ణం 40 శాతానికి కూడా పరిమితమైందని పేర్కొన్నారు.భూగర్భ జలాలు 12 నుంచి 20 మీటర్ల మేర పడిపోయిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.సాగునీరు అందకపోవడంతో పంటల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడిందని, దీంతో పాల ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గిపోయిందని పేర్కొన్నారు.రైతులు, పాడి రైతులు, పశుపోషకులు ఒకేసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీశైలంలో నీరు ఉన్నా.. రైతులకు ఎందుకు అందడం లేదు?,,శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ రాయలసీమ రైతులకు అవసరమైన మేరకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. రాయలసీమలో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం 30 నుంచి 40 టీఎంసీల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.హంద్రీ-నీవా, తెలుగు గంగతో పాటు మద్రాసు తాగునీటి అవసరాలకు కూడా తక్షణమే నీటిని అందించాలని కోరారు.తెలంగాణ నీటి వినియోగంపై స్పందించాలి,,తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం శ్రీశైలం నుంచి సుమారు 53 టీఎంసీల నీటిని కిందికి విడుదల చేస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడం లేదని విమర్శించారు.కరెంటును కొనుగోలు చేయవచ్చుని, నీటిని కొనలేమన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.



రాయలసీమ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు భరోసా ఏదీ?,,పంటలు ఎండిపోతున్నా రైతులకు ప్రభుత్వం నుంచి తగిన భరోసా లభించడం లేదని సాకె శైలజానాథ్ విమర్శించారు. పంటల సాగు కోసం రైతులే సొంతంగా బీమా ప్రీమియం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతుల తరఫున రూ.8,600 కోట్ల బీమా ప్రీమియం, రూ.11 వేల కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.శ్రీశైలం వద్ద ఆందోళనకు సిద్ధం,,రాయలసీమ రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. పంటలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయడంతో పాటు రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కూడా ఆందోళన చేపట్టేందుకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.రైతులు అధైర్యపడవద్దని, వారి సమస్యలపై పార్టీ తరఫున పోరాడుతామని భరోసా ఇచ్చారు.రాయలసీమ ప్రయోజనాలే లక్ష్యం,, రాయలసీమలో సాగునీరు, తాగునీటి సమస్యలు తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు.శ్రీశైలం నీటిని రాయలసీమ అవసరాలకు వినియోగించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.కరువు పరిస్థితులు మరింత తీవ్రమయ్యేలోపు రైతులకు సాగు నీరు, పంట నష్టపరిహారం, పశుగ్రాసం వంటి అంశాల్లో తక్షణ సహాయం అందించాలని కోరారు.రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, రాయలసీమ ప్రయోజనాల విషయంలో నిర్లక్ష్యం చేస్తే రైతుల తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్సార్‌సీపీ నేతలు హెచ్చరించారు.

# చిలకలూరిపేటలో హైటెన్షన్..





ప్రమాద మృతుల కుటుంబాల ఆందోళన.. ఎమ్మెల్యే హామీ ఇవ్వాలని డిమాండ్..

పరిహారం అందకపోవడంతో మృతదేహాలతో ఇంటి ముట్టడికి హెచ్చరిక.. భారీగా పోలీసుల మోహరింపు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

చిలకలూరిపేటలో హైటెన్షన్ నెలకొంది. గురువారం రాత్రి జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురి కుటుంబాలకు పరిహారం అందకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతదేహాలతో ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి హెచ్చరిక,,ఆటోలో ప్రయాణిస్తున్న వారిని ప్రైవేట్ ప్రయాణికుల బస్సు ఢీకొనడంతో ఏడుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది. అయితే ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా బాధిత కుటుంబాలకు పరిహారం విషయంలో స్పష్టత లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ వద్దకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు స్వయంగా వచ్చి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తమ వద్దకు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే మృతదేహాలతో ఎమ్మెల్యే నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్,,ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ కుటుంబాలకు జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని తక్షణమే పరిహారం అందించాలని కోరుతున్నారు. మృతుల కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# జగన్ జపం మాని.. పాలనపై దృష్టి పెట్టండి..

చంద్రబాబుకు వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్..

ప్రతి విషయంలోనూ జగన్‌ను టార్గెట్ చేయడం మానుకోవాలి..

వెలిగొండ ప్రాజెక్టు వైఎస్సార్ హయాంలోనే ప్రారంభమైంది..

జగన్ మంచి పాలన అలవర్చుకుంటే ప్రజలకు మేలు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు. శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 28, (ప్రజా ప్రేరణ) :**

రాష్ట్రాన్ని పాలించడంపై దృష్టి పెట్టకుండా ప్రతి విషయంలోనూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అలవాటుగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి.. ప్రతిసారీ జగన్ పేరును ప్రస్తావిస్తూ రాజకీయ



విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రతి విషయంలోనూ జగన్ పేరే ఎందుకు?,,రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. అయితే పాలనలో ఎదురవుతున్న ప్రతి అంశానికీ గత ప్రభుత్వాన్ని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బాధ్యులను చేస్తూ చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.జగన్ జపం చేయడం మానేసి.. రాష్ట్ర పాలనపై దృష్టి పెట్టాలి,అని చంద్రబాబుకు సూచించారు. వెలిగొండపై వాస్తవాలు గుర్తుంచుకోవాలి,వెలిగొండ ప్రాజెక్టు విషయంలో కూడా వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు గణనీయంగా ముందుకు సాగాయని పేర్కొన్నారు.

PRAJA PRERANA ,APTEL/26/A3850,Registration Number TELUGU DAILYKUNDURU SRINIVASA REDDY Publisher 9000449821 D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRA Address PRADESH - 523316.D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, MARKAPUR,Place of Publication PRAKASAM, ANDHRA PRADESH - 523316.MADDINENI NAGESWARA RAOP rinter BUILD-ING NO. 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. Address : SUNDAY PRINTING PRESS Printing Press (Name & Address) DOOR NO 1-94, KONETI BAZAR, PRAKASAM, ANDHRA PRADESH - 523316. KUNDURU SRINIVASA REDDY Owner D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRAPRDESH